# సభ్యత - సంభాషణ

బ్రహ్మా కుమారి ఊర్మిళ, మౌంట్ అబూ, రాజస్థాన్

నిఘంటువులో " సంభాషణ" అంటే మాట్లాడటం అని అర్థం . అది ఎలాంటి సమాచారమంటే వినేందుకు చెవులకు ఇంపుగా ఉండాలి. అనేక స్వరాల కలయికతో హార్మోనియం తయారయినట్లే పరస్పర భావాల మేళవింపుతో సంభాషణ తయారవుతుంది. సమన్వయం లోపిస్తే అది కోలాహలం లేక వ్యర్థం, అసభ్యమైన మాటలా మారిపోతుంది. ఈ పదాన్ని మనం చర్చ, సమాచారం, వివరణ అనే అర్థాలలో కూడా ఉపయోగించవచ్చు.

సాధారణంగా మనం పరస్పరం చర్చించుకునేందుకు భాషను ఆధారంగా భావిస్తాము. కాని భిన్నమైన భాషలున్నందున వాటికి కూడా ఒక పరిమితి ఉంది. ప్రపంచమంతటి లో సుమారు 5 వేల భాషలు మాట్లాడబడుతున్నాయి. అందులో 850 భాషలు భారత దేశంలో విభిన్న ప్రాంతాల్లో ఉపయోగిస్తున్నారు. భాష ద్వారా మాట్లాడే మరొక వ్యతిరేకమైన విషయమేమిటంటే మాట వెనుక దాగిన భావాన్ని గుర్తించలేక పోవటం, గుర్తించినా అందలి స్వచ్ఛమైన భావాన్ని చూసి చూడనట్లు ప్రవర్తించడం. అలాంటి స్థితిలో భాషకతీతమైన భావన వలన సంభాషణ ఉపయోగం పెరిగిపోతుంది. మనం మన సంకల్పం ద్వారా సంకల్పాలను స్పృశించి ప్రేరేపిస్తూఉంటాము. మరి జాగృతం చేస్తాం కూడా.

బ్రహ్మా కుమారిస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం యొక్క ముఖ్య కేంద్రమైన మౌంట్ అబూ పరిసరాలలో ఒక విదేశీ సోదరి ప్రపంచ పటం పైన లోతుగా స్థిరమైన దృష్టిని నిలపడం చూసి కుతూహలంతో ఏం చేస్తున్నారని ప్రశ్నించాను? ఆమె వెంటనే తన చేతి గడియారాన్ని చూసి ఇప్పుడు మధ్యాన్నం 2.30 గంటలయ్యింది. ఇప్పుడు మా దేశంలో ఉదయం 4 గంటలవుతుంది. కనుక మా దేశంలో ఉండే తోటి విద్యార్థులకు నేను ఏకాంతంలో కూర్చుని ఇచట నుండే గుప్తమైన సంభాషణ ద్వారా నేను తెలుసుకున్న భగవంతుని జ్ఞాన రత్నాలను వారికి పరిచయ మిస్తున్నాను అని సమాధాన మిచ్చారు. ఇంకా వారన్నారు, ఉదయం 4 గంటల సమయం (అమృతవేళ) చాలా పవిత్రమైన సమయం. ఈ సమయంలోనే వారి బుద్ధి జ్ఞానాన్ని గ్రహించడానికి పరిపూర్ణ యోగ్యతను కలిగి ఉంటుంది. టెలిఫోన్, ఫాక్సు, ఈ-మైల్ కన్నా కూడా వేగవంతమైన ఈ సంభాషణ రాజయోగం ద్వారా జరుగుతుంది.

రాజయోగ సాధనలో మన కర్మేంద్రియాలన్నిటిని రాజులా నియంత్రించి , సర్వ శక్తివంతుడైన పరమాత్మతో సంబంధాన్ని జోడించి ఆయన శక్తితో మన శక్తిని కలిపి మనం ఎంత దూరంలో ఉన్నవారితోనైనా విజయవంతంగా సంభాషించ వచ్చు . చైతన్య ఆత్మతో బాటు శరీరంలోని నరాలు, హార్మోనుల నెట్ వర్క్ ద్వారా సంభాషణలు జరగుగుతాయి. ఎన్నో పరిశోధనల వల్ల కూడా మనసు లోని ఆలోచనలు న్యూరో పోటైడ్ అనే రసాయిన తత్వాలలో మారిపోయి రక్తంతో పాటు శరీరంలోని ప్రతి అవయవానికి చేరతాయని రుజువయ్యింది. ఇలా మనసు, మెదడు వీటి ద్వారా ప్రతి అవయంతోనూ మాట్లాడతాయి. ఈ సంభాషణలే శారీరక ఆకృతికి ఆధారమవుతాయి.

ఇతర జీవరాసుల్లో కూడా ఈ సంభాషణలు జరుగుతాయి. ధ్వనులు , అవయవాల కదలిక రసాయిన ద్రవ్యస్రావం ఈ సంభాషణకు ఆధారం. వేగంతో సందేశాన్ని చేర్చే అనేక ఉదాహరణలు తేనెటీగల్లో కూడా ఉంటాయి. పెద్ద పెద్ద పశువుల్లో కోపం, భయం, సంతోషం మొదలైన ముద్రలు అవయవాల కదలిక వలన తెలుసుకోవచ్చు.

సంయుక్త రాష్ట్ర సంఘం 2001 సంవత్సరాన్ని "సభ్యత తో సంభాషణ " సంవత్సరం రూపంలో జరిపింది. సభ్యత అన్నింటిని సంభాషణ ద్వారా పరస్పర విశేషతలను స్వీకరించి సంపన్నులు కావాలనేదే దీని లక్ష్యం. సంభాషణకు వ్యతిరేక పదం వివాదం. వాదోపవాదాల్లో పోటీలు జరుపుతుంటారు, కాని దైనందిన జీవితంలో, వీటివల్ల ఏమి లభించదు. వివాదాల్లో మనకు మనమే గొప్పవారమనుకొని తమ అభిప్రాయాలకు యాంటీకు పోయి పూర్వపు అంచనాల ననుసరించే మాట్లాడతామ్. ఉదాహరణకు, ఒక ఫాదర్ మరియు నాస్తికుని మధ్య గంటసేపు వాదోప వాదాలు నడిచాయి. చివరకు నాస్తికుడు ఫాదర్ గాను, ఫాదర్ నాస్తికుడి గాను కావడానికి సిద్ధపడ్డారు. అంటే ఇరువురూ తమ తమ సిద్ధాంతాలను విదిలివేశారు కాని సంభాషణాల్లో మంచ్ విలువల పట్ల పట్టుదలతో ఉంది అతీతమైన సాక్షిభావాన్ని పాటిస్తే ఆత్మాభిమానంలో ఉంది ఎదుటి వారిని గౌరవిస్తే అనుమానాలకు తిలంజాలు ఇచ్చి మనసు ద్వారానే మనసుతో మాట్లాడగలం.

నేడు వ్యక్తులు, దేశాల మధ్య మానసిక విభేదాలు, అనుమానాలు, పోట్లాతలు, ద్వేషం, మోసం, ఆక్రమణలు మొదలైన అనేక కారణాలతో పాటు ఏకైక కారణమైన పరస్పర సంభాషణా లోపం కూడా ఉంది. మనం మాట్లాడుకుని సరైన వాతావరణాన్ని ఏర్పరిచి మానసికంగా ఏర్పడిన దూరాన్ని తగ్గించుకోవచ్చు. చెవిటి వారికి పరస్పరం సంభాషణ అర్థం కాకపోవచ్చు, కాని స్నేహంతో కూడిన సంభాషణ లోపించటం వలన చెవులుండి కూడా చెవిటి వారై తమ గొప్పలు తామే చెప్పుకుంటూ ఉంటారు . నేడు తీవ్ర వ్యాప్తి చెందే వ్యవస్థ ద్వారా ఒక్క క్షణంలో ఎవరి గురించైనా తెలుసుకోవచ్చు, ప్రభావితం కూడా చేయవచ్చు. ఈ విధంగా సభ్యతలను ఇచ్చి, పుచ్చుకోవడం జరుగుతూనే వస్తుంది. విదేశీయులు భారత దేశాన్ని దురాక్రమణ చేసినప్పుడు ధనం, వస్తు , వైభవాలతో పాటు ఆధ్యాత్మికతను కూడా వెంట తీసుకెళ్లారు. ఈ ఆధ్యాత్మికత నేడు అచ్చట ఎన్నో మార్పులను తెచ్చింది. దీని ఫలితంగా సంయుక్త రాష్ట్ర సమితి కూడా విశ్వ శాంతి కోసం హింసను వదిలి సంభాషణల్నే ఆధారం చేసుకోవలసి ఉంది.

సభ్యత అనేది సభ్యత గల వ్యక్తుల ద్వారానే ఏర్పాటు చేయ బడుతుంది. సభ్యత అనగా పవిత్రత, సభ్యులు అనగా, పవిత్రమైన జీవన విధానం కలవారు. భారతీయ సభ్యత ఎంతో ప్రాచీనమైనది. కాని కాల గమనంలో సభ్య జీవన (పవిత్ర) మూలతత్వాలను మరిచి భారతీయులు అసభ్య (అపవిత్ర) కర్మలలో నిమగ్నమై పోయారు. స్వాతంత్రయానికి ముందు భారతదేశం యొక్క నైసర్గిక స్వరూపంలో ముఖ్యంగా పశ్చిమంలో ఒక అసభ్యమైన ఆటవికరూపంలో మార్పు జరిగింది. సభ్యత లోపించిన ఇంత గొప్ప దేశానికి గౌరవ ప్రదంగా చేసేందుకు 1937 వ సంవత్సరంలో స్వయంగా, నిరాకారుడైన, పరమపిత పరమాత్మ ప్రజపిత బ్రహ్మ ముఖ కమలం ద్వారా ప్రజాపిత బ్రహ్మ కుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు. నాటి నుండి నేటివరకూ ఈ విశ్వవిద్యాలయంవిభిన్న

సభ్యతా సంస్కారాలను జోడించి జాతి,మత , వర్గ, వయోభేదం లేని, పరస్పరం లాభాన్ని చేకూర్చే సేవలు విశ్వస్థాయిలో చేస్తూ ఉన్నది. ఇచట కామ, క్రోధ, లోభ, మోహ, అహంకారాలే కాక, ఈర్ష్య, ద్వేషం, మోసం, తిరస్కారాల వంటి అధర్మాలను పరివర్తన చేసే విషయాలు నేర్పబడతాయి. కాని మత మార్పిడులు కాదు. నేడు సభ్య సమాజాలన్నీ తమ పూర్వ రూపానికి దూరమై వికృతంగా తయారయ్యాయి. ఎందుకంటే, సభ్యతకు మూలాధారమైన సభ్య మానవుడే తన ఆది, అనాది, స్వత్యము, పవిత్రము, శక్తివంతమైన ఆత్మిక స్వరూపాన్ని మరిచి దైహిక బలహీనత లకు వశమయ్యాడు. మనం మన అనాది గుణాల్ని స్వరూపాన్ని గుర్తించి ఆచరించి, పవిత్రులమై దిగజారి పోతున్న విలువలను మరలా నిలబెట్టాలి. ఈ విధంగా సృష్టి నంతటిని దైవి సభ్యతలోనికి చేర్చటం నేదెంతో అవసరం. దీని కోసం రాజయోగమొక్కటే శక్తివంతమైన ఆధారంగా మనకు సహకరిస్తుంది. అన్ని భాషల్లోనూ యోగమనే మాట ఈ పేరుతోనే ఉంది. ఎవరైనా మనసు వ్యతిరేకంగా మాట్లాడుతున్నప్పటికీ వారిని రాజయోగం ద్వారా మనవారిగా పరివర్తన చేయగలం. ఉదాహరణకు. బీర్బల్ ను పరీక్షించేందుకు కొందరు ఆస్థాన సభ్యులు తమ మనసుల్లో ఏముందో తెలుసుకోమని షరతు పెట్టారు. అప్పుడు బీర్బల్ నిండు సభలో అందరి ముందు వీరి మన్సులో చక్రవర్తి దీర్ఘాయిషు కలవాడిగా ఉండాలని, ఈ రాజ్యం సర్వ సమృద్ధమై ప్రజలంతా సుఖంగా ఉండాలనే కోరిక కలిగి ఉన్నారని చెప్తారు. ఆ సభ్యుల మనసుల్లో ఈర్శ్యాగ్ని మండిపోతున్నా, బీర్బల్ మాటలు అసత్యమైనా తిరస్కరించలేకపోయారు. ఈ చక్కని సమాధానం వారిని ఎల్లప్పటికీ బీర్బల్ మేలుకోరే వారిగా తయారు చేసింది. ఈ రాజయోగ సాధన ద్వారా కూడా మనిషిలో కీడు నుండి మేలును వెతికే కళను వికసింప చేసుకోగలగాలి. ఇది ఉన్నత్త స్థాయి గల పవిత్రమైన పద్ధతి. మీతో మీరు మాట్లాడుకోండి. మనం ఒక్కరిమే అభినయం చేస్తున్నట్లుగా ఆత్మిక రూపంలో ఎదురెదురుగా ఉంటాం. మనకు మనమే పవిత్ర సంకల్పాలను ఆశీర్వాదాలను ఇచ్చి దృఢంగా చేసు కుంటాము. సర్వశక్తులకు నిలయం,మూలాధారమైన పరమపిత పరమాత్మ తో ఆత్మిక సంభాషణ చేయటం. ఇందులో మనం పంచ తత్వాల ప్రపంచంలోనికి తండ్రి అయిన పరమాత్మను ఆహ్వానించిగాని లేక పంచ తత్వాల కతీతమైన శాంత ప్రపంచంలో పరమాత్మ సాన్నిధ్యంలో మనల్ని మనం అనుభవం చేసుకుంటాం. ఆయనతో ప్రేమ, శక్తులతో నిండిన ఆత్మిక సంభాషణ చేస్తాం. విశ్వంలోని ఆత్మలతో సంభాషిస్తూ ఈ స్థితిలో ఉన్నతమైన మానసిక భూమిలో పరంధామం లేక సూక్ష్మ వతనంలో ఉంటూ విశ్వాత్మలందరికీ శివ పరమాత్మ యొక్క కళ్యాణప్రదమైన సందేశాన్ని అందచేస్తాం.

ఇలాంటి సభ్యతగల సంభాషణ ద్వారా ఈ సృష్టి స్వర్గ భూమి కాగలదు. ఓం శాంతి .ఓం శాంతి . ఓం శాంతిః